GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 6 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# లో ఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తా

## కొరటికల్ లో 33 / 11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ

## గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉండొద్దు .. ఎంఎల్ఏ

## రైతన్నలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి .. ఎమ్మెల్సీ

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను సన్మానించిన మందుల బీరప్ప

2లో

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో లో ఓల్టేజ్ సమస్య లేకుండా చేస్తామని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మండలములోని కొరటికల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33 / 11 కెవి సబ్ స్టేషన్ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్ ఈ



# సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి

- పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- తిరుమలాయపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, పభుత్వ ప్రకృతి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


6లో



# నాలాలో దిగబడిన నీళ్ల ట్యాంకర్

హైదరాబాద్ రోడ్లు అకస్మాత్తుగా కుంగిపోతున్నాయి. భూకంపం వచ్చిందా అన్న తీరుగా రోడ్డు కుంగిపోతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడ, ఎప్పుడు రోడ్డు కుంగిపోతుందో అని అందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది బంజారాహిల్స్ ఉదయ్ నగర్‌లో నాలా పై కప్పు కూలింది.. తాజాగా మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నం.1లో మహేశ్వరి టవర్స్ వద్ద ఇలాంటి ఘటనే జరిగింది. మహేశ్వరి టవర్స్ అపార్ట్‌మెంట్‌కు నీటి సరఫరా చేసేందుకు ఎస్కే సంస్థకు చెందిన 10వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకర్ వచ్చింది. అపార్ట్‌మెంట్‌కు పది అడుగుల దూరంలో ఒక్కసారిగా పెద్ద శబ్ధం చేస్తూ భూమిలో కుంగిపోయింది. దీంతో డ్రైవర్, క్లీనర్లు అప్రమత్తమై డోర్ తెర్చుకొని బయటకు దూకడంతో ప్రాణాలు దక్కాయి. ఉదయం కావడం..జన సంచారం పెద్దగా లేకపోవడంతో ప్రాణనష్టం వాటిల్లలేదు. అయితే ఈ పురాతన నాలా కావడం ఒకవైపు, మరోవైపు సోమవారం కురిసిన కుండపోత వర్షానికి రోడ్డు కుంగినట్లు ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడంలో సఫలీకృతం






## రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతాం

### ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**స్త్రగండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన కొనసాగుతుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద గల మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో మంగళవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పది సంవత్సరాల కాలం నుంచి కొత్త రేషన్ కార్డులు కావాలని ఎదురు చూస్తున్న ప్రజలకు ఇది ఒక పండుగా లాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని పేద ప్రజల ప్రభుత్వం అని అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీ సేవలు, మండల రెవెన్యూ ఆఫీసులు, రేషన్ కార్డు అధికారుల ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యామని ఇంకా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, భాజాపా అని లేకుండా అందరికి సంక్షేమ పథకాలు ఫలాలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు ఉండడం సమాజంలో ఓ గుర్తింపు అని ఆరోగ్య శ్రీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం అని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందన్నారు. ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు మంజూరు చేసి, నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్‌డీవో వెంకట్‌రెడ్డి, ఏ ఎస్ ఓ పుల్లయ్య, రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ మండలాల తహసీల్దార్లు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# నర్సింహులగూడెం లో 33/11 సబ్ స్టేషన్ ప్రారంభించిన: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి :** మండలం పరిధిలోని నర్సింహుల గూడెం గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యంతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. 33/11 సబ్ స్టేషన్ ని ప్రారంభించడం జరిగింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలో పలుచోట్ల విద్యుత్ 33/11విద్యుత్ సబ్ స్టేషన్స్ ప్రారంభోత్సవం చేయుటలో భాగంగా నాంపల్లి మండలం పరిధిలోని నరసింహుల గూడెం చేరుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి గిరిజన దుస్తులను అలంకరించి స్వాగతం పలికినారు గ్రామస్తులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను శాలువాలతో పూల బోకెలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నర్సింహులగూడెం, రాందాస్, తండా మధ్యలో చుట్టుపక్కల ప్రాంతాలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించిన 33/11 సబ్ స్టేషన్ ను ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మండల తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, విద్యుత్ శాఖ సిబ్బంది, రాందాస్ తండా తాజా మాజీ



సర్పంచ్ నీలిమ రవి నాయక్ నరసింహుల గూడెం మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, బెల్లంకొండ నాగరాజ్, జాన్ తండా క్రమ శాఖ నాయకులు సుధాకర్, జమున నాయక్ లు నాంపల్లి టౌన్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, చిలుకూరి బిక్షం వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు తదితర ముఖ్య సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# లో ఓల్టేజ్ సమస్య లేకుండా చూస్తా

(మొదటి పేజీ తరువాయి)

వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు..గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.నాయకులు మందుల బీరప్ప ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లను సన్మానించారు.. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఇంట వెలుగు నింపేల , రైతన్నలకు 24 గంటలు విద్యుత్ అందేలా చూస్తామని,విద్యుత్ సమస్య తలెత్తకుండా సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు ప్రపోజల్ పంపమన్నారు.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ లు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మునుగోడుపై దృష్టిపెట్టి నిరంతరం అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయం అన్నారు.విద్యుత్ అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు..విద్యుత్ శాఖ అధికారులు డి ఈ అన్నయ్య, ఏ డి ఈ అశోక్ కుమార్, ఏఈ సురేష్ కుమార్,సబ్ ఇంజనీర్లు గోపీకృష్ణ,సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు ,అనంత లింగస్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు, అద్దంకి సుమన్,విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు..

# జనగాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05(క్రైమ్ మిర్రర్):** నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శివం చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా జనగాం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సాదు శివ కుమార్ మాట్లాడుతూ నా వంతుగా పేద విద్యార్థులకు తోచిన సహాయం చేస్తూన్నావు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థానంలోకి వెళ్లి మీరు కూడా గ్రామానికి తోచిన సహాయ సహకారాలు అందించాలి అని కోరారు.నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ టి. ఓ గిరిబాబు మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగు నీటి పైన అవగాహన కల్పించారు.ఆరోగ్యావంతమైన మనిషి రోజుకు 3-5లీటర్స్ వాటర్ తాగాలి. వాటర్ త్రాగకపోవడం వల్ల కిడ్నీస్ లో రాళ్లు వస్తాయి అలా అనేక రకాల రోగాల బారిన పాడుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ భూములను పరిరక్షించాలి

- ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల
- అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం వెలుగుమట్ల శివారు గొల్లగూడెం గ్రామ పరిధిలో ఈద్గా ఖబరస్తాన్‌తో పాటు వీటి పక్కనున్న సర్వే నెంబర్ 431, 432, 425 సర్వే నెంబర్లలోని సుమారు 350 కోట్ల విలువ చేసే వక్ఫ్ భూమిని కొంతమంది ప్రయివేట్ భూమిగా చూపిస్తూ జిల్లా అధికారుల అండతో కాజేస్తున్నారని ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్ కోశాధికారి నస్రీన్ ఆరోపించారు.ఖమ్మంలో ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్తాఫానగర్‌లో సర్వే నెంబర్ 481, 482, 483, 484, 485లలో సుమారు 15 ఎకరాల 24 కుంటల భూమి ఉందని వీటికి సంబంధించిన ముతవల్లీలు వారి వంశీకులు కలిసి అక్రమంగా అమ్ముకున్నారని తెలిపారు. అలాగే వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం పరిధిలో మొత్తం 72.29 కుంటల భూమి ఉందని తెలిపారు. ఈ భూములలో ముస్లింల ప్రార్థనా స్థలం ఖబరస్తాన్ ఉన్నయని వీటికి ఎలాంటి నష్టం జరిగినా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. వెలుగుమట్ల




రెవెన్యూలోని 431 సర్వే నెంబర్ సుమారు 12 ఎకరాల 34 కుంటల భూమి ఉందని దీనిలో 4 ఎకరాల 11కుంటల భూమిని వక్ఫ్ భూమి కాదని వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఎన్‌ఓసి ఆర్డర్ రాసి ఇచ్చారని చెప్పి అమ్మేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ కను సైగలతో సర్వే నెంబర్ 425లో ఓ బిల్డర్ భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్‌కు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఆధారాలు సమర్పించామని తెలిపారు. వెంటనే ఈ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో నసీమా ఆర్షి తరుణం ఫాతిమా రఫియా జరీనా అనీఫా ఆఫ్రిన్ మెహ్రాజ్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిని, కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని, కేజీబీవి పాఠశాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. దయాలసిస్ కేంద్రాన్ని, రోగుల ఓపీలను, ఆసుపత్రి రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని సూచించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, తల్లి శిశువు మరణాలు జరగకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పరిసరాలను, వంటగది, తరగతి గదులను, పాఠశాల రికార్డులను, నూతనంగా చేపడుతున్న గదుల పనుల పురోగతిని చూసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి, కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, చదువుపైన దృష్టి సారించే విధంగా చూడాలని అధ్యాపకులకు సూచించారు. ఆమె వెంట ఆర్డిఓ శ్రీదేవి, డీఎంహెచ్ వో మాతృనాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శంకర్ నాయక్, కానిస్టేబుళ్లు శిరీష ప్రశాంత్ ఉన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలతోనే బీఆర్ఎస్ లో చేరికలు

- రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలు విసుగుచెందారు
- కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్)ః** తెలంగాణలో అధికారం చేజించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం, కడ్తాల్ మండల కేంద్రంలో దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పేర్లు గుర్క శ్రీకాంత్ యాదవ్ బాలకృష్ణ మధు మహేష్ గణేష్ లింగం సురేష్ రమేష్ మహేష్ రేవల్లి మల్లేష్ రేవల్లి మధు శ్రీరాములు వంశీ శ్రీకాంత్ ధనంజయ్ ఆంజనేయులు నాగరాజు మహేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం దక్కించుకోవడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో



పబ్బం గడుపుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి కృష్ణయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ప్రవీణ్ కుమార్ నాయకులు సుదర్శన్ రెడ్డి శ్రీశైలం యాదవ్ శివ యాదవ్ నరసింహ జైపాల్ రెడ్డి రమేష్ రాములు వెంకటేష్ శ్రీకాంత్ చరణ్ బిక్షపతి మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ దృష్టికి పదో వార్డు సమస్యలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక చండూరు మున్సిపాలిటీలో పదో వార్డులోని ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు.గడిచిన నాలుగు నెలల నుండి మిషన్ భగీరథ వాటర్ రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాగే 25 రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదు. వార్డులో కూలిపోయిన ఇల్లు ఉండటం వల్ల కట్లపాములు సంచారం చేస్తున్నందున ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే పది రోజుల నుండి వార్డులో ఒక కుక్క 15 మందిని దాదాపు కరవడం జరిగింది. వీటిపై చర్య తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందులో శిరంశెట్టి శ్రీధర్ బాబు, హరీష్,శ్రవణ్, బ్రహ్మచారి, బిక్షమయ్య, శేఖర్, శ్రీను,సతీష్ మల్లయ్య నాగరాజు సోమ్రబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకన్ని సీట్లు కేటాయించాలి?



**నారాయణపేట, ఆగష్టు 05(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకమై మన ఓటు మనవాళ్లకే వేసుకోవాలని గోపి రజక పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు దన్వాడ చంద్రశేఖర్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా గౌరవ సలహాదారులు ఎల్లప్ప సార్,వెంకటప్ప సార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండి మా సత్తా ఏంటో



గెలిచి చూపిస్తామని వారన్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆమోదించిన తర్వాతే స్థానిక సంస్థల ఎలక్షన్స్ కు పోవాలని అన్నారు. బీసీలు చాలా చైతన్యం అయ్యారు కాబట్టి రానున్న రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి గోపాల్,జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడంపల్లి మోహన్, వీరేశ్, జిల్లా కార్యదర్శి సాయిలు,జిల్లా యూత్ అధ్యక్షులు కె.రవి కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కె.నరేష్,నర్వ మండల అధ్యక్షులు బుచ్చన్న, మండల యూత్ అధ్యక్షులు రవి కుమార్, పట్టణ అధ్యక్షులు రఘు, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు



# చండూరులో భవిత కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి భవిత కేంద్రాన్ని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మానసిక శారీరక ఎదుగుదల లేని విద్యార్థుల బాగోగులు చదువు పై ఆరా తీశారు. చాక్లెట్లు పంపిణీ చేసి విద్యార్థులతో మాట్లాడారు.

# కమాన్‌పూర్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్, ఆగస్టు 5, పెద్దపల్లి :** కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సయ్యద్ అన్వర్‌ను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూ, అన్వర్ గారు నిస్వార్థంగా పార్టీకి సేవలు అందిస్తూ, కార్యకర్తల మద్దతుతో పార్టీకి బలంగా నిలిచారని కొనియాడారు. అన్వర్ తండ్రి సయ్యద్ ముజఫర్ మహమ్మద్ గ్రామాభివృద్ధికి పోలీస్ స్టేషన్‌కు 20 గుంటలూ, బస్టాండ్‌కు గుంట భూమి దానం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సత్కార కార్యక్రమంలో కమన్పూర్ టౌన్ అధ్యక్షుడు గుంజపడుగు రవి, మండల గౌరవ అధ్యక్షులు వెంకటేష్, బిజిగిరి ఆంజనేయులు, మండల యువజన అధ్యక్షులు గుంజపడుగు సంతోష్, యువజన జనరల్ సెక్రటరీ బంధాని చంద్రమౌళి, సమ్మెట శేఖర్, గుంజపడుగు చిన్నసది, పెద్దసది, గుంజపడుగు నరేష్, చెరుకు సుధాకర్, బొంబాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్, ఆగస్ట్ 6:** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ముత్యాల వాసంతితో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ భరతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన 393 దరఖాస్తుల పరిష్కార స్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తులను మళ్లీ రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని, కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్లు కిరణ్, రంజిత్, ధరణి ఆపరేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ వైనాల రాజుకు ఘన సత్కారం

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్,ఆగస్టు 5:** కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన వైనాల రాజును సంఘం మండల అధ్యక్షుడు మంథని రఘు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంథని రఘు మాట్లాడుతూ, వైనాల రాజు చిన్న వయస్సులోనే రాజకీయాల్లో ప్రవేశించి అనేక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారని,ఆయన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారనీ వైనాల రాజు రాజకీయ ప్రస్థానాన్ని చూచినట్లయితే%- 2007లో వార్డ్ మెంబర్‌గా, 2009లో ఉప సర్పంచ్‌గా, అదే సంవత్సరం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, 2013%-%2018లో సర్పంచ్‌గా, 2017 నుంచి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, 2020%-%2025లో సింగిల్ విండో డైరెక్టర్‌గా, 2021లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, 2023లో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడని. ఇప్పటి వరకు ఆయన చేపట్టిన ప్రతి పదవిలోనూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, నిష్ఠగా సేవలందించారని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. తాజా ఏఎంసీ చైర్మన్ పదవిలోను ఆయన అదే విధంగా ప్రజలకు



ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సన్మాన కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు మంథని రఘు, కమాన్‌పూర్ టౌన్ అధ్యక్షుడు గుంజపడుగు రవి, మండల గౌరవ అధ్యక్షుడు గుంజపడుగు వెంకటేశం, నాయకులు బిజిగిరి ఆంజనేయులు, మండల యువజన అధ్యక్షుడు గుంజపడుగు సంతోష్, యువజన జనరల్ సెక్రటరీ బంధాన్ని చంద్రమౌళి, సమ్మెట శేఖర్, గుంజపడుగు చిన్నసది, పెద్దసది, గుంజపడుగు నరేష్, అనిల్, చెరుకు సుధాకర్, బొంబాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి





- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- సోలిపురంలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ ,చెరువు పరిశీలన
- సర్వే చేసి హద్దులు ఫిక్స్ చేయాలని ఆదేశం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గ్రౌండ్ లెవల్ లో మిషన్ భగీరథ పనులు పూర్తి కాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మండలములోని సోలిపురం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మార్నింగ్ వాక్ చేస్తూ చెరువును పరిశీలించారు..నీరు సకలకోటి ప్రాణాలకు జీవనాధారం అన్నారు..చెరువులు అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు..కాంట్రాక్టర్లు పైపై పనులు చేసి డబ్బులు దన్నుకున్నారని మండిపడ్డారు.సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.చెరువు హద్దులు ఫిక్స్ చేయాలని ఆర్డీఓ శ్రీదేవి కి ఆదేశించారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి.ఇంచార్జీ తహశీల్దార్ నరేష్ ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్ ,పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి,సర్వేయర్ నాగేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,మాజీ సర్పంచ్ యాదయ్య,బీమనపల్లి సైదులు,అనంత లింగస్వామి గౌడ్,ఆరేళ్ల సైదులు, పొలగొని ప్రకాష్,రుషికేశ్ గౌడ్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగంతో పాటు వ్యాపారం కూడా రాణించాలి

**యువతను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు గాదె శివ చౌదరి**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ లో సోదరుడు మోరంపూడి చెన్నారావు నూతన వ్యాపారం మొబైల్ క్యాంటీన్ టీ పాయింట్ ను కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మనుగడకు నమ్మకం అనేది ముఖ్యమని, నమ్మకం, విలువలతో కూడిన ఏ ఆలోచన, ఏ వ్యాపారమైన ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ రోజుల్లో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని మనిషి మనుగడకు ఉద్యోగం ఒకటే సరిపోదని, వ్యాపారం కూడా తప్పనిసరి, మనిషి 24 గంటల్లో ఎక్కువ భాగం కష్టపడటానికి ఇష్టపడాలని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఎంఎంఎస్ ఈ ముద్ర లోన్స్, అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోతున్న రాజీవ్ యువ వికాసం వంటి వంటి పథకాలు యువతను స్వయం ఉపాధి వైపు నడిపిస్తున్నాయని యువ నాయకుడు వ్యాపారం వైపు దృష్టి సారించిన శివ చౌదరి



యువతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెక్కళ్లపు అన్వేష్, మోరంపూడి నరేష్, బలుసు సతీష్ , సుధీర్, రాము తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (క్రైమ్ మిర్రర్) :** గచ్చిబౌలి ఏరియా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ గ, గరుడ ఏజెన్సీ లో పనిచేసే సెక్యూరిటీ రాజు పనిచేసే సమయంలో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నీ అడ్డుకోవడం తో వారు అతనిపై తలపై రాడుతో దాడి చేసి చంపేశారు. గరుడ ఏజెన్సీ యాజమాన్యాన్ని రాజు కుటుంబ సభ్యుల నష్టపరిహారం కోరగా, గరుడ ఏజెన్సీ యాజమాన్యం దానిని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్మికుల ద్వారా ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిగా గరుడ ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్ రాజు కుటుంబానికి తగిన సాయం చేయాలని నిర్లక్ష్యం వహించద్దని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకుడు రవి విజ్ఞప్తి మేరకు రాజుకి యజమాన్యం తరపున నష్ట పరిహారం(7,50,000) ఏడు లక్షల యాభై వేలు రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసుతో మానవత దృక్పథంతో మా కుటుంబానికి సహాయం చేసినందుకు రవికి వాళ్ళ బృందానికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

## వ్యాపారం వృద్ధి చెందాలంటే వినియోగదారులకు నచ్చేలా సేవలు అందించాలి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (క్రైమ్ మిర్రర్) :** వినియోగదారులు నచ్చేలా సేవలందిస్తే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీమదుర్గ భవన్ మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకున 11 శాఖ ను మంగళవారం బ్యాంక్ చైర్మన్ జెట్టి గోపీచంద్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్%a% ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో ప్రారంభించబడింది. రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువు లోపల బ్యాంకు సేవలను అందించాలని సూచించారు. బ్యాంకు శాఖోప శాఖలుగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ కే తులసి ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ ఇన్ చక్రవర్తి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానని, జనాన్ని నమ్మించి గుంట నక్కలా వేలకోట్లు దోచుకున్న కేసీఆర్

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (క్రైమ్ మిర్రర్) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవకతవకలు జరిగాయని, నాటి ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయాల వల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగమైందని జస్టిస్ ఘోష్ కమిషన్ నిగ్గు తేలిచిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ నిర్మాణం కేవలం కేసీఆర్ నిర్ణయమే. ముఖ్య మంత్రి , ఉప ముఖ్య మంత్రి చాల స్పష్టంగా సుదీర్ఘమైన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రజలు అందరికి చాల స్పష్టంగా చెప్పారని తెలిపారు. కాళేశ్వరరావు కేవలం అవినీతి ప్రాజెక్ట్ కేసిఆర్ కుటుంబం కేవలం దోచుకుంది, దాచుకుందని మాత్రమే అనుకున్నాం. కానీ నిన్న ఆ సమావేశంలో జస్టిస్ ఘోష్ నివేదిక చూసాక, ఈ కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రజా ధనాన్నిదుర్వినియోగం చేసిన విధానం ప్రజా జవాబుదారిగా ఉండాల్సిన ముఖ్య మంత్రి, ఒక ట్రస్టీ గా ఉండాల్సిన ముఖ్య మంత్రి తన ఒంటెద్దు పోకడలతో నియంతృత్వ విధానాలతో నిర్లక్ష్య ధోరణితో ఎన్ని అవలక్షణాలు ఉన్నాయో అన్ని రాత్రి పూట డైనింగ్ టేబుల్ మీద కూర్చొని వారు తీసుకున్న నిర్ణయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన గత పాలకుడు కేసిఆర్ అని స్పష్టం అయిందని, ఈ కూలి పోయిన కాళేశ్వర్ రావు ప్రాజెక్ట్ కు పూర్తిగా బాధ్యత తీసుకోవాల్సిందే కేసీఆర్ రేపు అసెంబ్లీ కి వచ్చి బహిరంగంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రూ. 38,500 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, అంచనా వ్యయాన్నిఏకంగా రూ. లక్ష10 వేల 248 కోట్లకు పెంచారని, కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో తీసుకున్న రూ. 87,449.15 కోట్ల రుణాలు రాష్ట్రానికి గుదిబండగా మారాయన్నారు. తెలంగాణ కు కాపలా కుక్కలా ఉంటా అని జనాన్ని నమ్మించి గుంట నక్కలా వేలకోట్లు దోచుకోవడం.. అక్రమ సంపాదన కోసం కాళేశ్వరం కట్టడం తో లక్షల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం.. ప్రజలను పాలించమని అధికారం ఇస్తే 10 ఏళ్లు మందేసుకోని ఫాం హౌస్ లో పడుకుని తాను తెలంగాణ ను బంగారు తెలంగాణ చేశానని ప్రచారం చేసుకోవడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. మీది అసమర్థ పాలన అనే మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని మీకు బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉండడం వల్లే పదేండ్లలో మీరు ఎన్ని కుంభకోణాలు చేసినా.. మీవైపు సీబీఐ, ఈడీ కన్నెత్తి చూడలేదని, రాష్ట్రానికి కేంద్రం పైసా ఇవ్వకపోయినా మీరు మూతులు ముడుసుకొని కూసున్నరని, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి మిగులు రాష్ట్ర ఖజానాకు తెగులు పట్టించిను అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కవిత బీసీ ధర్నాపెద్ద జోక్ పదేండ్లు ఆమెకు బీసీలు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం, బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. అమలు పోరాటంలో అందరూ కలిసి రావాలి బీసీ రిజర్వేషన్ల కోసం రాజకీయాలకతీతంగా పోరాడుదాం ముస్లింలను సాకుగా చూపి బీసీ బిల్లుని బీజేపీ అడ్డుకుంటోంది అన్నారు. కేంద్రం పై ఒత్తిడి పెంచేందుకు, కనువిప్పు కలిగేలా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నాం అన్నారు.

# వరద ముంపు బాధితులకు ఆహార పదార్థాలు, వస్తువులతో పునరావాసం

పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నిన్న కురిసిన భారీ వర్షానికి పలు నాలా పరివాహక ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ అమృత్ నగర్ తండా, దీన్ దయాల్ నగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయి స్థానికులు రోడ్డున పడ్డారు. ప్రధానంగా నివాసాల్లో ఆహార పదార్థాలు ఇతర వస్తువులు పనికిరాకుండా పోవడంతో నిన్న రాత్రి వాళ్ళు ఆహారం తినే పరిస్థితి లేకుండా పోయిందని, కట్టుబట్టలతో రోడ్డును పడిన బస్తీ వాసులు కంటిమీద కునుకు లేకుండా అప్పటికి తాత్కాలికంగా హౌసింగ్ బోర్డు 15 ఫేస్ దగ్గరలో గల ఇందిరమ్మ గృహాల్లో తలదాచుకున్నారు. మంగళవారం ఉదయం వరద ముంపు బాధితులకు మున్సిపల్ అధికారులు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ ఫంక్షన్ హాల్ లో పునరావాసం ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన బండి రమేష్ మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈమేరకు కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని ఫంక్షన్ హాల్ లో బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. బాధితులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, పరిస్థితులు కుదుటపడే వరకు ప్రభుత్వమే అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, స్థానిక నాయకులు బాకీ, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ఆగస్టు 05(క్రైమ్ మిర్రర్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆర్యోగ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు.ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి



నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ ఆగస్టు 6:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు గుర్తించగా రెవిన్యూ శాఖ వారు సీజ్ చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సప్తగిరి కాలనీ లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ ల ఇసుక డంపులను గుర్తించడం జరిగింది. సప్తగిరి కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రామగుండం తహసీల్దార్ గారికి సమాచారం అందించగా వారు ఆర్ ఐ గారిని పంపగా వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సిజ్ చేసిన తదుపరి విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయం ను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...రామగుండంలో స్థానిక ఎమ్మెల్యే , కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డంపులు గా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది ఇది చట్టరీత్యా నేరం . అక్రమంగా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలువచేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.



# మట్టిలో వెలిసిన హనుమంతుడు విగ్రహానికి పోటెత్తి పూజలు చేస్తున్న భక్తులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ ఇందిరాగాంధీ హౌసింగ్ సోసైటీలో మట్టిలో హనుమంతుడి విగ్రహం బయటపడింది. మట్టిని చదును చేస్తున్న సమయంలో ఒక్కసారిగా హనుమంతుడి విగ్రహం బయటకు వచ్చింది. దీనిని చూసిన స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైయ్యారు. మట్టిలో హనుమంతుడి విగ్రహం బయటకు వచ్చిందని ఆనోటా ఈనోటా అందరికి తెలిసిపోవడంతో స్థానికులు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి చేరుకున్నారు. హనుమంతుడి విగ్రహాన్ని అక్కడే ప్రతిష్టించి కొబ్బరికాయలు కోట్టి పూజలు నిర్వహించడం ప్రారంభించారు. ఈ ప్రాంతంలోనే దేవాలయాన్ని నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శివ, వెంకటేశ్వరరావు, నాని, లక్ష్మి, రాజేశ్వరి, శ్రావణి, పద్మ, నాగలక్ష్మి, మణెమ్మ పాల్గొన్నారు

# ప్రేమావతిపేట్ నుంచి యూనివర్సిటీకి దారి ఆరు ఫీట్లు వదలాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రేమావతిపేట్-యూనివర్సిటీల రోడ్డు సమస్య మళ్లి తెరపైకి వచ్చింది. గతంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చోరవతో సమస్యకు పరిష్కారం లభించింది అని అంతా అనుకున్న ఇది మళ్లి మొదటికి వచ్చినట్లు కనిపిస్తుంది. వివరాల ప్రకారం ప్రేమావతిపేట్ దళిత బస్తీ నుంచి యూనివర్సిటీలోకి వెళ్లే ప్రధాన ద్వారం నుంచి ఆరు ఫీట్ల దారికి అ్యధికారులు, గ్రామ ప్రజలు ఒప్పుకున్నారు. కానీ ఇపన్పుడు మాట మార్చి ఆరు ఫీట్ల దారిలో రెండు ఫీట్ల గేట్ తెరిచి ఉంచుటకు గేటు అమర్చడానికి అధికారులు పనులు చేపడుతున్నారని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ప్రేమావతిపేట్ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చెప్పిన విధంగా ఆరు ఫీట్ల గేట్ అమర్చుతూ ఉదయం వేళల్లో ఆరు ఫీట్లు తెరిచి ఉంచుట కోసం రాత్రి వేళల్లో గేటు బంద్ చేసే విధంగా ఇక్కడి ప్రజలు ఒప్పుకున్నారు. ప్రజల కోరిక ప్రకారమే అధికారులు ఒప్పుకోవాలని కోరడం జరుగుతుంది. ప్రజలు ఉపయోగించేలా ఈ దారిని వదలాలని స్థానికులు కోరుతున్నారు.



# రోడ్లు, డ్రైనేజీ సమస్యలను త్వరలోనే పూర్తి చేయిస్తా





రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఎస్టిమేషన్ వేస్తే నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్, శీలం కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వర్షాల దశ్య నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆయన దష్టికి తీసుకువచ్చారు. సీసీ రోడ్డు పనులకు నూతన ఎస్టిమేషన్‌లు వేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రై నేజీ పైపులైన్ సరిగ్గా లేకపోవడంతో డ్రై నేజీ నీరు పొంగిపోర్లుతున్నాయని నూతన పైపులైన్ కోసం తీసుకున్న ఎస్టిమేషన్ పనులు త్వరగా ప్రారంభమయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ నర్సింహ్మామూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ పాండుయాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి సూపర్‌వైజర్ లోకేనాథ్, శీలం శ్రీరాములు, మన్మోహన్‌రెడ్డి, శీలం లక్ష్మయ్య, మధుసూధన్‌రెడ్డి, అంజయ్య, రాజు, శీలం విజయ్, శ్రీకాంత్‌రెడ్డి, శివయ్య, ప్రశాంత్, ఎస్‌ఎఫ్ఐ మహేందర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







## ఆదర్శ కాలనీ బస్తీ దవాఖానాలో ఆయుష్మాన్ భారత్ టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

**గండిపేట్(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో బస్తీ దవాఖాన ప్రాంగణంలో ఆయుష్మాన్ భారత్ టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ పాపారావు పర్యవేక్షణలో ఈ కార్యాక్రమ జరగగా స్థానిక ఇంటిగ్రేటెడ్ హెల్త్ సెంటర్(ఐహెచ్‌సీ) ఆధ్వర్యంలో జరిగింది. శిబిరంలో షుగర్ టెస్టులు, హెచ్‌ఐవీ టెస్టులు, ఎక్స్‌రేలు, బీపీ చెకప్‌లు వంటి పరీక్షలు నిర్వహించగా సుమారు 250 మందికి పైగా వైద్య సేవలు అందించారు. డాక్టర్ ఆదిల్ సోహెల్ సహయంతో ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించారు. టీబీ సూపర్‌వైజర్ ఎండి రహీం మాట్లాడుతూ టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి అని అన్నారు. పట్టుల్లో మాకు కావాల్సింది అవగాహన మాత్రమేనన్నారు. ఈ ఆరోగ్య శిబిరాల ద్వారా ముందస్తుగా రోగ నిర్ధారణ జరిగి సమయానికి చికిత్స అందించడం ద్వారా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చున్నారు. ప్రజలు స్వచ్ఛందగా ముందుకు వచ్చి తమ ఆరోగ్యాన్ని తనిఖీ చేయించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్‌కుమార్, టీబీ హెచ్‌వీ మధుబాబు, ఐసీటీసీ కౌన్సిలర్ గీతాలు, శ్రీనివాసులు, రమ్య, నాజిమ్మ, టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ అర్బన్ హెల్త్ సెంటర్ స్టాఫ్ నర్స్ జ్యోతిరవికుమార్, ఆయుష్మాన్ భారత్ బీడీ ప్రతినిధులు, ఆశావర్కర్లు లక్ష్మి, రూప, నాగవేణి, అనురాధ, స్థానికులు ఏర్వ కుమారస్వామి, అదేల్ల బాలు, దస బాలరాజ్, గోంత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న ఎన్ఆర్ఐ/ ఎన్ఆర్ఐ ప్రయోజిత కోటాలో మిగిలిన సీట్ల భర్తీకై కౌన్సిలింగ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం అందిస్తున్న వివిధ యూజీ కోర్సులకు సంబంధించి ఎన్ఆర్ఐ/ ఎన్ఆర్ఐ ప్రయోజిత కోటాలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 8వ తేదీన వాక్%-%ఇన్%-%కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నటుల రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్.విద్యాసాగర్ ప్రకటించారు. రాజేంద్రనగర్‌లోని పీజేటీఏయూ పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ వాక్%-%ఇన్%-%కౌన్సిలింగ్ 8వ తేదీ ఉదయం 11 గంటలకు జరగనుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ప్రవేశ రుసుములతో వాక్%-%ఇన్%-%కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు పిజేటిఏయూ అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని సూచించారు.



## ఎంజీఐటీలో ఒక రోజు సదస్సు ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ టెక్నాలజీలో ఫరదర్ టెక్నాజి ఇన్ జర్మనీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అనే అంశంపై సీజీసీ-ఎం, జీఐటీ, మెక్‌ట్రానిక్స్ అండ్ మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా ఒక సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి మెటీరియల్ ప్రాధాన్యత, మెకానికల్ అండ్ మెటీరియల్ ఇంజనీరింగ్ విశిష్టతను వివరిస్తూ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సదస్సుకు జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆఫ్ బ్రేమెన్‌లో మెకానికల్ విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టగర్ రిచర్డ్ దిగానార్ట్ ముఖ్య వక్తగా హాజరైయ్యారు. అధునాతన తేలికైన మిశ్రమ పదార్థాలతో నిర్మించిన ఏరోస్పేస్ వ్యవస్థలం గూర్చి, ఎయిర్ క్రాఫ్ట్‌ని పని తీరును పర్యవేక్షించడానికి, సంభావ్య సమస్యలను అంచనా వేయడానికి, కార్యచరణ భద్రతను మెరుగు పరచడానికి ఏఐ అల్గారిథమ్‌లు, రియల్ టైమ్ డేటాను ఉపయోగించే విమాన వ్యవస్థల డిజిటల్ ప్రతిరూపాలు, డిజిటల్ ట్విన్స్ అనే భావనను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీటీ, మెకానికల్, ఎంఎంఈ బీటెక్ 7వ సెమినార్ చదువుతున్న విద్యార్థులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, ఆర్‌డీసీ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ఈశ్వరప్రసాద్, సీజీసీ%-%ఎం, జీఐటీ విభాగధిపతి డాక్టర్ సి.ఎస్.శ్రీనివాస్, సీజీసీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.



## అపూర్వంగా అత్తాపూర్ 2001-02 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గండిపేట్, క్రైమ్ మిర్రర్ :** అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన రామకృష్ణ ప్రస్తుతం డిప్యూటీ తాహశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నేను సైతం అన్న చందంగా ఉదార స్వభావంతో ఏడు క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్లతో పాటు రూ.25 వేల రూపాయల విలువ గల మూడు అల్మారాలు పాఠశాలకు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత తెలిపారు. రామకృష్ణ చేసిన సహాయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, పీఆర్టీయూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్, ఉపాధ్యాయులు సాయి ప్రసాద్ రావు, రజియా బేగం, సుజాత, పిడి రంగారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.





## వినాయక చవితి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేయాలి

- భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సేవా సమితి అధ్యక్షులు వై.శ్రీధర్
- పత్తికుంట, పల్లెచెరువుల వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని సర్కిల్ ఉపకమీషనర్‌కు వినతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారుల పూర్తి సహకారం ఎంతో అవసరమని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సేవా సమితి అధ్యక్షులు వై.శ్రీధర్ అన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు జరిగే గణేష్ ఉత్సవాలకు తగు ఏర్పాట్లు నిర్వహించాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ బి.సురేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వై.శ్రీధర్ మాట్లాడుతూ రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లలో ఉన్న పత్తికుంట, పల్లెచెరువుల వద్ద మరమ్మత్తులు, చెత్త శుభ్రపరచుట, లైటింగ్ సదుపాయాలు, మండపాల వద్ద శుభ్రత, వచ్చిపోయే భక్తులకు మంచినీటి సదుపాయం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక చవితి సందర్భంగా పత్తికుంట, పల్లెచెరువులలో వినాయక విగ్రహాలను నిమర్జనం చేసే రోడ్లను బాగు చేయాలన్నారు. గుంతలను మూసి వేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూఆలన్నారు. చెరువులలో మరమ్మత్తులు, చెత్తచెదారం శుభ్రం చేయడం, లైటింగ్ సదుపాయం, వచ్చిపోయే భక్తుదలకు మంచినీటి సదుపాయం తదితర ఏర్పాట్లు చేయాలని కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, కొమురయ్య, బొక్క బాల్‌రెడ్డి, రాజ్‌పాల్‌రెడ్డి, కె.సుధాకర్, రాజశేఖర్‌రెడ్డి, జి.బాబురావు, డివిజన్ కోకన్వీనర్ ఈ.వేణుగోపాల్, పవన్ తదితరులున్నారు.

## మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో...

- సామాజిక అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05(క్రైమ్ మిర్రర్):** సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యజ్ఞ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన గోడపత్రికను యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ) జి వీరారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల మీ జీవితాలే కాదు , మీ కుటుంబాలు కూడా నాశనం అవుతాయి అని ,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు రాబోయేరోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలను చేయాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేష్ ,యాట మహేందర్ ,పంతంగి రంజిత్ కుమార్ ,ఎర్రబోయిన శ్రీను , ఉదయ్ కిరణ్ ,భూమిక ,తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు అభివృద్ధి నా ప్రధాన ఏజెండా..



- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 05(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యం పదవుల కోసం ఆశించే వ్యక్తిని కాదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం,చిమిర్యాల గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు నియోజకవర్గంలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పైనా ఉందని ఆయన అన్నారు. మా ఇద్దరి పార్టీలు వేరైనా, అభివృద్ధి మాత్రమే తమ ప్రధాన ఏజెండా అని ఆయన పేర్కొన్నారు. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు కొందరు తాను మంత్రి పదవి రాలేదనే మాట్లాడుతున్నానని అంటున్నారని,ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుండి పోటీ చేసేవాడినని అన్నారు.మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే తాను ఇక్కడి నుండి పోటీ చేశానని, పదవుల కోసం ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదని ఆయన గట్టిగా చెప్పారు. తనకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమేనని, ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయనని ఆయన భరోసా ఇచ్చారు.రాజగోపాల్ రెడ్డి మా ఎమ్మెల్యే అని ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తానని ఆయన అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ వైఎస్ఆర్ చర్చిలోకి ప్రవేశిస్తున్న డ్రైనేజీ నీరు



- చోద్యం చూస్తున్న అధికారులు, సిబ్బంది
- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**గండిపేట్(క్రైం మిర్రర్):** డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో అవి కాస్తా చర్చిలోకి ప్రవేశిస్తున్నాయని సమస్యల పరిష్కారంలో అధికారులకు చిత్తశుద్ధి లేని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ క్రిస్టియన్, మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు బెన్నీ, నాయకులు సుదీప్‌ల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా వైఎస్ఆర్ చర్చిని సందర్శించారు. హుడా కాలనీ తానీషానగర్‌లో కట్టిన అంబియన్స్ కోర్టు అపార్ట్‌మెంట్ వెనుక ప్రక్కన, భాగ్యలక్ష్మినగర్ చివరలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఓయూ కాలనీ పరిధిలోని అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేనందు వల్ల డ్రైనేజీ నుంచి విడుదలైన కలుషితమైన అశుద్ధ జలాలతో పొంగి పోర్లుతు వైఎస్ఆర్ చర్చిలోకి వస్తున్నాయన్నారు. దీంతో చర్చికి వచ్చే ప్రజలు, స్థానిక నివాస ప్రజలు దుర్వాసన కారణంగా భరించలేకపోతున్నారన్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు రూపా రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, సుమనళిని, బాబురావు, కందాడ ప్రవీణ్‌కుమార్, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.